ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

సోమవారం 19-05-2025 పేజీలు : 7




## ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా చర్యలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ కలెక్టరేట్, మే 18 (ప్రజాజ్యోతి)
కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కేంద్రంలోని చెన్నారావుపేట, ముగ్దు%శీ%పురం, పాపయ్యపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను, జల్లి గ్రామ రైస్ మిల్ ను, నెక్కొండ మండల ధాన్యం కొనుగోలు కేంద్రం, సంగె%శీ% మండలం లోని తీగరాజుపల్లి, కాపుల కనపర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైతుల నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

మిగతా 4లో...



## తప్పని ఎదురుచూపులు

వరంగల్, మే 18: వరిలో సన్నరకం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌గా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ క్షేత్ర స్థాయిలో రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. కొనుగోలు కేంద్రాలకు దొడ్డురకంతో పాటు సన్నరకం ధాన్యం వస్తోంది. అయితే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి వారం, పది రోజులు గడుస్తున్నప్పటికీ బోనస్ డబ్బులు మాత్రం వారి బ్యాంకు ఖాతాల్లో జమ కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం హామీఇచ్చిన విధంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ డబ్బులు ఎప్పుడు ఖాతాల్లో పడుతాయోనని రైతులు ఎదురుచూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వరి సాగు బాగా పెరిగింది. సాధారణంగా జిల్లా రైతులు వానాకాలం సీజన్‌లో సన్నాలు, యాసంగిలో దొడ్డురకం పండిస్తారు. అయితే ప్రభుత్వం సన్నాలకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రకటించడంతో యాసంగి సీజన్‌లోనూ కొందరు రైతులు సన్నాలు సాగు చేశారు.

## కుల మతాలకు అతీతంగా తీరంగా యాత్ర

**తీరంగా యాత్రను విజయవంతం చేయాలి : రావు పద్మ రెడ్డి**




7

హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 28, ప్రజాజ్యోతి
ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని, భారత సాయుధ దళాల పట్ల పౌరుల కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరచే రాజకీయేతర ఉద్యమంగా దేశవ్యాప్తంగా చేపడుతున్న తిరంగ యాత్రను హనుమకొండ నగరంలో విజయవంతం చేయాలని బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి లు పిలుపునిచ్చారు.

## పుష్కరాలకు పోటెత్తిన భక్తులు

**- లక్షలాదిగా పుష్కరాలకు తరలి వస్తున్న భక్తజనం - జనసంద్రంగా మారిన కాళేశ్వర పుణ్యక్షేత్రం**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 18 (ప్రజాజ్యోతి)**
సరస్వతి పుష్కరాలకు నాలుగవ రోజు ఆదివారం ఉదయం నుండే లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్త జనం కాళేశ్వరం క్షేత్రానికి చేరుకున్నారు. శనివారం ట్రాఫిక్ జామ్ కావడంతో ఎదురైన ఇబ్బందులు తిరిగి పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా వాహనాల రాకపోకలు సాగాయి.సరస్వతి అంతర్వాహిని నది పుష్కరాలను పురస్కరించుకని భక్తులు త్రివేణి సంగమ తీరాన పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం గంగమ్మ ఒడిలో జంగమయ్యను ఆరాధిస్తున్నారు. నది తీరంలో పవిత్ర స్నానాలు ఆచరించిన తరువాత నదీ తీరంలోనే సైకత లింగాలను తయారు చేసి శివుడిని ప్రత్యేకంగా పూజించే ఆనవాయితీని పాటిస్తారు.ఆ తరువాత సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన 17 అడుగుల ఏకాశిల సరస్వతి మాతను, శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వర స్వామిని, శుభానంద దేవిని, సరస్వతి మాతను దర్శించుకుంటున్నారు. ఆధ్యాత్మికతతో ఉట్టిపడుతున్న త్రివేణి సంగమ తీరం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తుల రద్దీ కొనసాగుతున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు.



# వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరికలు



ఖానాపురం మే 18( ప్రజాజ్యోతి)
ఖానాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు రాదారపు అశోక్ అధ్యక్షతన నాజీతండా గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బి ఆర్ స్ పార్టీ కి చెందిన కార్యకర్తలు మూడు కళ్యాణ్ బానోత్ వెంకటేష్ గుగులోత్ నరేష్ లవుడ్యా ప్రశాంత్, కునూసోత్ వరుణ్,బానోత్ శ్రీకాంత్, బానోత్ దినేష్ లావుడ్య సతీష్ అజ్మీరా శశికాంత్ కునూసోత్ రెడ్డి కునూసొత్ మోహన్ తదితరులకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించి మెజారిటీ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డ మీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు రాదారపు అశోక్ జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లి మధు,అబోతు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి కలకోటి సహాదేవ్ అనబత్తుల విజయ్ బీజేవైఎం అధ్యక్షుడు ఆకుల హేమంత్ గోవిందు రాజు యాదవ జాటోత్ గణేష్లి తదితరులు పాల్గొన్నారు

# మత్తు వద్దు ఆరోగ్యం ముద్దు..

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభాకర్

మరిపెడ,మే18(ప్రజాజ్యోతి)
యువత మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలబారిన పడి ఆరోగ్యంతోపాటు జీవితం నాశనం చేసుకుంటుందని,వాటిని నియంత్రించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. సమాజంలో నేటి యువత పై అధిక ప్రభావం చూపుతున్న మత్తు పదార్థాలు వల్ల కలిగే నష్టాన్ని ప్రజలకు వివరిస్తూ వాటి నుంచి రక్షించేందుకు ఆయన తనవంతుగా విస్తృత ప్రచారం చేపట్టారు.ఇందులో భాగంగా ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు.అపాయకరమైన బొమ్మతో కూడిన విచిత్రమైన వేషధారణతో ఫ్లెక్సీ చేతపట్టుకొని,కరపత్రాలను పంచుతూ మైక్తో సంత,జాతర తదితర జన సామర్థ్య ప్రదేశాలలో మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హాని కలిగించే డ్రగ్స్ వద్దు..ప్రాణమే ముద్దు,సేవ్



లైఫ్ అంటూ యువతను మేల్కొల్పడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అల్వాల శ్రీనివాస్, లాలు,తదితరులు ఉన్నారు.

# పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్ కి మాతృవియోగం

## హసీనా బేగం పార్థివ దేహానికి నివాళిఅర్పించిన విప్,ఎంపీ

మరిపెడ,మే18(ప్రజాజ్యోతి)
మహబూబాబాద్ జిల్లా మరిపెడ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్ కు మాతృ యోగం కలిగింది. కొంతకాలంగా అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారి తల్లి హసీనా బేగం (72) ఆదివారం పరమపదించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్,మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

**- హసీనా బీబికు నివాళులర్పించిన ప్రముఖులు..**
పట్టణ అధ్యక్షుడి తల్లి మరణ వార్త తెలుసుకొని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,జిల్లా యువ నాయకులు నూకల అభినవరెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, మహబూబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,మాజీ కో ఆప్షన్ నెంబర్ షేక్




మక్సుద్,మౌలానా బది ఉజ్జమ, సదర్ రజబలి,మహమ్మద్ అఫ్జల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా, టి యు డబ్ల్యూజె ఐజేయు జిల్లా బాధ్యులు షేక్ అక్తర్ పాషా వారి వెంట కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్జల్, సయ్యద్ అప్సర్, వాంకుడోత్ రవి, బోడ రవి, మేఘనాథ్, రవికాంత్, లెజెండ్ పరశురాములు,బానోతు శ్రీను, తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి చేయూత

పర్వతగిరి, మే 18 (ప్రజాజ్యోతి)
పర్వతగిరి మండలం జమలాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గోదారి రాజు తల్లి అలివేలు ఇటీవల అకాల మరణం చెందగా జమాల్ పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జన్ను కనకయ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల సన్న బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో గోదారి



నరేష్ , భైరబోయిన సాధయ్య, కారింగుల కిషన్ ,గోదారి సంపత్ ,దుడ్డు రాజు ,బండి కుమారి,గోదారి నవీన్ ,జిల్లా సతీష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అందాలు వీక్షించేందుకు

# జాయ్ రైడ్ హెలికాప్టర్ ఏర్పాటు

### జాయ్ రైడ్ ద్వారా పుష్కర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కరీంనగర్ సిపి గౌస్ అలం





భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మే 18 (ప్రజాజ్యోతి)
ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాయ్ రైడ్ ద్వారా సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పుష్కర ఘాట్లు, రహదారి సదుపాయాలు, శానిటేషన్, శుద్ధీకరణ చర్యలు, టెంట్ సిటి, స్టాళ్లు, భద్రతా ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు జాయ్ రైడ్ హెలికాప్టర్ ద్వారా త్రివేణి సంగమం, కాళేశ్వర దేవస్థానం, కాళేశ్వరం చుట్టు ప్రక్కల అడవులు తదితర అందాలను వీక్షించడానికి జాయ్ రైడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సన్న వడ్ల కొనుగోలు చేయడంలో మిల్లర్ల జాప్యం

### బిజెపి మండల అధ్యక్షుడు రాధారపు అశోక్

ఖానాపురం మే 18( ప్రజా జ్యోతి)



రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు బోనస్ రూపంగా క్వింటాకు 500రూ చొప్పున చెల్లిస్తామని ఆశ చూపి తీర పంట కోసి కాంటాకు సిద్ధం చేసాక మిల్లర్లు సన్న వడ్లు కొనమని ముక్కుసూటిగా రైతన్నకు చెప్పుతూ అన్నదాతను ఆగం చేస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టి సన్న బియ్యం పంట వేసేలా చేసి నేడు కనీసం వడ్లను కొనుగోలు చేయకుండా. మిలర్ల వద్ద 2నుండి 3 కేజీ లను కొతకోస్తు . రైతులను చిన్న చూపు చూస్తు రైతులను ఇబంది పెట్టడం సరైన పద్ధతి కాదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతన్నకు న్యాయం చేయాలని రైతుల ను భాద పెట్టడం సరైన పద్ధతి కాదని మీకు చేతనైతే మీరు ఇచ్చిన మాట ప్రకారం తక్షణం స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చొరవ తీసుకొని సన్న వడ్లు కొనుగోలు చేసి బోనస్ సకాలంలో చెల్లించే విధంగా చూడాలని ఖానాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు రాధారపు అశోక్ అన్నారు.

## సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చర్యలు తప్పవు..

### పర్వతగిరి సి ఐ రాజగోపాల్

పర్వతగిరి, మే 18 (ప్రజాజ్యోతి)




సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పర్వతగిరి సిఐ రాజగోపాల్ హెచ్చరించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాలద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, వాయిస్ రికార్డులు పెట్టకూ డదన్నారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా వ్యవహరించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ బి ప్రవీణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు పైన పూర్తి విచారణ చేపడతాం

**బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య**



**కొత్తగూడ మే 18 ప్రజాజ్యోతి**
మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలియాదవ్ మాట్లాడుతూ కొత్తగూడ మండలంలో వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మతితప్పిన బీఆర్ఎస్ మండల నాయకులు అవస్తవాలు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. అధికారులను బ్లాక్ మెయిల్ చేసి లోన్ల పేరిట కమిషన్లు తీసుకొని లోన్లు ఇప్పించిన ఘనత మీ బిఆర్ఎస్ మండల నాయకులదని మండలంలోని ప్రజలందరికీ తెలుసు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాసిరకం రోడ్లు వేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు ప్రతి వర్క్ పైన క్వాలిటీ ఇన్స్పెక్టర్ ఉంటాడన్న విషయం కూడా మర్చిపోయి అవగాహన లేని ప్రచారం చేస్తున్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి అడ్డుకుంటున్నారని అన్నారు. సీఎంఆర్ ఎఫ్ చెక్కు పైన విచారణ జరిపిస్తాం. ఇప్పటికైనా బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకొని వెనుకబడ్డ కొత్తగూడ మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య,ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి యాదవ్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న,రూపుసింగ్, రంజిత్, ప్రశాంత్, ఇరుప రాజేశ్వర్ సీనియర్ నాయకులు గుమ్మడి సమ్మయ్య, సోలం వెంకన్న, మేర్గు ఐలయ్య,కిరణ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నాంచారమ్మతల్లికి తిరుగు వారం..

**- నాంచారమ్మకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు - రామానుజాపూర్ కు తరలివచ్చిన నాలుగు రాష్ట్రాల ఎరుకల కులస్తులు**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామంలోని పంటపొలాల్లో ఉన్న ఎరుకల నాంచారమ్మ దేవాలయంలో తిరుగు వారం జాతర ఆదివారం ఘనంగా జరిగింది. తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎరుకల నాంచారమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ఆధ్వర్యంలో నాంచారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లోకిని రాజు మాట్లాడారు. ఈనెల 12 నుండి వారంరోజులపాటు ఎరుకల నాంచారమ్మ జాతర వైభవంగా జరిగిందని,2018 నుండి ఎరుకల నాంచారమ్మ జాతర నిర్వహిస్తుండగా నాంచారమ్మ విగ్రహాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా ప్రతిష్టాపన చేశామని అన్నారు. నాలుగు రాష్ట్రాలకు చెందిన ఎరుకల కులస్తులతో పాటు వేలాది మంది భక్తులు తరలి వచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాకతీయుల కాలంలో నిర్మించిన ఏకైక ప్రాచీన నాంచారమ్మ ఆలయం కావడంతో ప్రతి జాతరకు భక్తుల సంఖ్య పెరుగుతోందని ,భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కావలసిన ఏర్పాట్లను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూర్తి చేశామని అన్నారు. జాతరకు భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు



నాంచారమ్మ వేషధారణ ఉన్న పిల్లలతో జాతకం చెప్పించుకుని వెళ్లారని అన్నారు. అనంతరం నాంచారమ్మ హుండి లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నాయకులు ఉత్సవ కమిటీ, డైరెక్టర్లు కేతిరి బిక్షపతి, కేతిరి సుభాష్,పల్లకొండ భాస్కర్ ,పల్లకొండ ఎల్లా స్వామి, సాళ్ల బాబు, మేడ బంగారయ్య, దేవర్ల సతీష్ ,గౌరవాధ్యక్షుడు కేతిరి సారయ్య, మానుపాటి రమేష్ , పాలకుర్తి సురేష్, కోనేటి రాజు, దేవర్ల పరమేష్, పాలకుర్తి ప్రమీల, కూరాకుల సరోజన, కేంసారం రాజు ,కేతిరి సారయ్య, మల్లయ్య, లక్ష్మణ్ తదితరులున్నారు.

# సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను గడువులోగా పూర్తి చేయాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ కలెక్టరేట్, మే 18 (ప్రజాజ్యోతి) :**
సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ నగరంలో కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులైన హాస్పిటల్ బ్లాక్స్, యుటిలిటీ బ్లాక్, ధర్మశాల, కిచెన్, డైనింగ్, సెక్యూరిటీ, లాండ్రి, ఎక్విప్మెంట్, తదితర పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు. స్ట్రక్చర్ నిర్మాణ పనులు, స్ట్రామ్ డ్రెన్ పనులు పూర్తయ్యాయని, మాసోనరీ పనులు 86 శాతం, మెకానికల్ ఎలక్ట్రికల్ ప్లంబింగ్ పనులు 78 శాతం పూర్తయ్యాయని, అధికారులు కలెక్టర్ కు వివరించగా, సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనుల్లో మరింత వేగం పెంచి ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చే డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ మెడికల్ విభాగాలను ఏర్పాటు చేయుటకు అవసరమగు స్థలం మరియు మెడికల్ పరికరాలు ఎక్కడ అమర్చాలో సంబంధిత మెడికల్ విభాగాల అధిపతులు క్షేత్ర స్థాయిలో భవనంలో పరిశీలించి ఖరారు చేయాలని ఎంజిఎం పర్య వేక్షకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర, ఎంజీఎం, కేఎంసీ సూపరింటెండెంట్లు కిషోర్, రాంకుమార్ రెడ్డి, టిజిఎంఎస్ ఐడిసి ఈఈ ప్రసాద్, డిఎం హెచ్ ఓ సాంబశివరావు, ఎల్ అండ్ టి అధికారులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి, మే 18, ప్రజాజ్యోతి**
మండలంలోని గట్టి కల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు చెవ్వు కాశీనాథం కుమార్తె వివాహ%శీ% ఆదివారం కిష్టాపురం వి ఆర్ గార్డెన్స్ లో ఆదివారం జరపగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల సురేందర్రావు, ముద్దెర బోయిన వెంకన్న, నయీమ్, వేణు, మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి తదితరులు హాజరై వధూవరులను నిండు నూరేళ్లు సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు.

## పట్టడి కోయ గిరిజన సాంస్కృతి పుస్తక రచయిత వరలక్ష్మి కి ఘనంగా సన్మానం

**కొత్తగూడ మే 18 ప్రజాజ్యోతి**



కొత్తగూడ మండల కేంద్రం కొమరం బీమ్ హాల్ నందు "పట్టడి కోయ" గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు పై అధ్యయనం చేసిన కుంజ వరలక్ష్మి కొత్తగూడ మండల%శీ% ఈశ్వర గూడెం గ్రామానికి చెందిన వారు సూరవారం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం వరంగల్ లో ఎం. ఫిల్ గ పరిశోధన ఆధారంగా రూపొందించిన " పట్టడి కోయ గిరిజన సంస్కృతి-అధ్యయనం" పుస్తక ఆవిష్కరణ పంచాయతీ రాజ్ మంత్రివర్యులు డా. సీతక్క చేతుల మీదుగా హైదరాబాద్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ రోజు కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి " తుడుం దెబ్బ" ఆధ్వర్యంలో కుంజ వరలక్ష్మి ఆదివాసీ బిడ్డకు తుడం దెబ్బ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది... కార్యక్రమం లో పాల్గొన్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ మాట్లాడుతూ నిరుపేద ఆదివాసీ కుటుంబం లో పుట్టిన కుంజ వరలక్ష్మి తమ జాతీ సాంస్కృతి సంప్రదాయలను వెలుగులోకి తీసుకు రావాలని " పట్టడి కోయ " రీఛార్స్ లో భాగంగా పుస్తకన్ని తీసుకురావడం జరిగింది. ఈ పుస్తకం ఆదివాసి సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భవిష్యత్తులో ఆదివాసి యువతీ యువకులు ఈ మార్గం లో నడవాలని సూచించడం జరిగింది. కార్యక్రమం లో తుడం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్క యాదగిరి, తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, పూనెం సందీప్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, పుల్స సాంబయ్య,వజ్జ నర్సింహా రావు,కుర్సం ఆదినారాయణ,వజ్జ సారయ్య, ముడిగ లక్ష్మీనారాయణ, దారం రాజేష్, చుంచ విజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా సవార్ లచ్చమ్మ పండుగ సంబరాలు

**అబ్బాయి పాలెం లో ఇంటింటా సంబరాలు**

**మరిపెడ,మే18(ప్రజాజ్యోతి)**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో దళితుల ఆరాధ్య దైవంగా భావించే సవర్ లచ్చమ్మ పండుగను కనుల పండుగగా జరుపుకు న్నారు. ఆదివారం కాలని లో సామూహికంగా నిర్వహించిన పండగకు కుటుంబ సభ్యులు బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.గత నెల రోజుల నుండి పండగ ఏర్పాట్ల కోసం కాలనీవాసులు తీవ్రమైన కృషి సంకల్పించారు. సుమారు 200 కుటుంబాలకు పైగా పాల్గొని ఈ పండుగకు దళితులు నూతన వస్త్రాలతో, అట్లాగే ఇంటిని అలంకరించి,ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి జినక బాలకృష్ణ,గొంగడి వెంకన్న,జిన్నా బిక్షం,జిన్న లచ్చయ్య, జిన్నా జంపయ్య, నందిపాటి వెంకన్న, జనకఇద్దయ్య,నవీన్,హైదరాబాద్ చంద్రయ్య,జినక వీరయ్య,జినక ఉపేందర్,పరశురాములు,తదితరులు ఉన్నారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా చర్యలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ కలెక్టరేట్, మే 18 (ప్రజాజ్యోతి)** కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం కేంద్రంలోని చెన్నారావుపేట, ముగ్ధ%శీ%పురం, పాపయ్యపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను, జల్లి గ్రామ రైస్ మిల్ ను, నెక్కొండ మండల ధాన్యం కొనుగోలు కేంద్రం, సంగె%శీ% మండలం లోని తీగరాజుపల్లి, కాపుల కనపర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైతుల నుంచి ఇప్పటి వరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా! ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? అని ఆరా తీశారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు పంపించాలని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువను వెంటనే ఖాళీ చేసే ప్రయత్నం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకూడదని, ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి తూకం చేయించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే నిర్దేశిత మిల్లులకు తరలించాలని, లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద సకాలంలో అన్‌లోడింగ్ చేసుకునేలా పర్యవేక్షించాలన్నారు. తగినంత టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా చేపట్టవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామ రైస్ మిల్ ను తనిఖీ చేసిన కలెక్టర్ మిల్లులోని రికార్డులు, ధాన్యం మైచర్ యంత్రాలు, బియ్యాన్ని పరిశీలించారు. రోజుకు వచ్చే ధాన్యం వివరాలు, మిల్లు కెపాసిటీ అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ దంపతుల పూజలు

### గోశాల నిర్వహణకు రూ. 56వేల వితరణ



**గణపురం ప్రజాజ్యోతి మే 18**

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం గోశాల నిర్వహణలో భాగంగా పనిచేస్తున్న పానిగంటి గణేష్ కు వేతనం కింద రూ 56 వేలను అందజేశారు.ఈ సందర్భంగా గోశాల గోమాతలకు నవీన్ కుమార్ సుమతి దంపతులు పండ్లను అందజేశారు. అనంతరం డాక్టర్ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గోశాల నిర్వహణకు వేతనాన్ని అందజేసిన నవీన్ కుమార్ సుమతి దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# అధికారులు వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి

### అకాల వర్షాలతో అన్నదాతకు కష్టాలు

### బిజెపి మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు

**గణపురం ప్రజాజ్యోతి మే 18**



వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో వేగవంతం చేసి రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని గణపురం మండల బిజెపి అధ్యక్షుడు ఊర నవీన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అకాల వర్షాలతో అన్నదాత కష్టాలు తెలుసు కోవడానికి గణపురం మండలంలో ని వివిధ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు లారీలను సమకూర్చాలని ప్రభుత్వన్ని కోరారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు

# తిరంగా ర్యాలీకి మద్దతుగా కార్యకర్తలు భారీగా తరలిరావాలి

## బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ,మే 18 ,ప్రజా జ్యోతి)** రాయపర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గం యాత్రికుల పైన జరిగిన నరమేదానికి ప్రతి దాడి గా భారత సైన్యం తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం ద్వారా పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసి దాదాపు 100 కి పైగా ఉగ్రవాదులను హతమార్చి పాకిస్తాన్ ని కోలుకోలేని దెబ్బ కొట్టి విజయవంతం గా టార్గెట్ ను పూర్తి చేసిన సందర్భంగా ఈ నెల 19 -05-2025 సోమవారం న భారత త్రివిధ దళాల విరోచిత పోరాటానికి గుర్తుగా జనగామ జిల్లా కేంద్రం లో తిరంగ్ ర్యాలీ నిర్వహించడం జరుగుతున్నది. కావున బూత్ అధ్యక్షులు మండల నాయకులు జిల్లా నాయకులు మోర్చాల బాధ్యులు మరియు యువజన సంఘాల నాయకులు అన్ని పార్టీల నాయకులు తప్పకుండ హాజరై భారత సైన్యం కి సంఘీభావం తెలపాలి అని అన్నారు.ఈ కార్యమానికి ముఖ్య అతిధి గా బిజెపి కేంద్ర కమిటీ సభ్యులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ లో పాల్గొంటారు కావున కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రావణ్ యువ మోర్చా మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్ బిజెపి మండల నాయకులు సోడియ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**గణపురం ప్రజాజ్యోతి మే 18 :** భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలంలో పలు వివాహ వేడుకలలో జరిగిన పలువురి వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ భూపాలపల్లి శాసనసభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు వివాహ వేడుకల వివరాలు చెల్పూర్లో భాషవేణి సారంగం కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించారు సింగరేణి కమ్యూనిటీ హాల్ 1000 క్వార్టర్స్ లో జరిగిన మేకల కుమారస్వామి గౌడ్ కుమార్తె వివాహానికి హాజరై ఆశీర్వదించారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ కాబట్టి రజిత రవీందర్ మాజీ సర్పంచ్ కొత్త పద్మ వెంకన్న శివాలయం చైర్మన్ రామదాసు ప్రభాకర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న గుర్రపు నాగరాజు గౌడ్



**టేకుమట్ల మే 18 ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని ఎంపేడు గ్రామానికి చెందిన బీజేపీ మండల నాయకులు చాటకొల్ల తిరుపతి తల్లి చాటకొల్ల వీరమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అంతిమ యాత్రలో పాల్గొన్న టేకుమట్ల మండల బీజేపీ అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్. వారి వెంట బిజెపి నాయకులు దేశెట్టి గోపాల్,మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య,శ్రీపతి శివ కుమార్ గౌడ్,సదయ్య అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలులో రికార్డ్ చిటకోడూరు కేంద్రం

**గత సీజన్ లో కమిషనర్ ఇచ్చిన సూచనలతో ఈసారి సమస్యలకు చెక్ : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**


ఫైల్ ఫోటో

**జనగామ జిల్లా ప్రతినిధి, మే 18 (ప్రజాజ్యోతి) :** ఆరుగాలం శ్రమించి కష్టపడి సాగు చేసే రైతులకు అండగా ఉండి వారు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇస్తూ కేంద్రాలకి వచ్చే ప్రతీ గింజను కొనుగోలు చేయాలి అన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో సన్న రకం, దొడ్డ రకం ధాన్యలకు గాను ఐకేపీ, పిఏసిఎస్ కలిపి మొత్తం 258 కొనుగోలు కేంద్రాలని ఏర్పాటు చేసి సజావుగా ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని కేంద్రాలలో కంటే స్థానిక మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన చీటకోడూరు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ఈసారి సీజన్ లో రికార్డ్ సృష్టించిందన్నారు. గత సంవత్సరం రబీ సీజన్ లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి. ఎస్ చౌహాన్ జిల్లాలోని పెంబర్తి, నెల్లుట్ల, మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన చీటకోడూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలని సందర్శించారని అక్కడ ఉత్పన్నమైన సమస్య ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారని, ఆ సమస్య లు మళ్ళీ ఎదురుకాకుండా తీసుకోవలిసిన జాగ్రత్తలను, చేపట్టాలిసిన చర్యలను అధికారులకు కమిషనర్ వివరించారన్నారు. కమిషనర్ ఇచ్చిన సూచనలు, సలహాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి సీజన్ లో కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో సాఫీగా సాగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. చీటకోడూరు కొనుగోలు కేంద్రంకి సంబందించి రబీ సీజన్ 2023 -2024 సంవత్సరం లో 177 మంది రైతుల వద్ద నుండి 11104 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా, ఖరీఫ్ 2024-25 సంవత్సరంలో 192 మంది రైతుల నుండి 12990 క్వింటాళ్ళు, అలాగే రబి 2024-25 సంవత్సరంలో 497 మంది రైతుల నుండి ఇప్పటి వరకు 38104 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయడం వల్ల జిల్లాలో అత్యధికముగా ధాన్యం కొనుగోలు చేసిన కేంద్రంగా రికార్డు సృష్టించిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా రైతులు పండించిన ప్రతీ గింజను కోనేంత వరకు అధికారులు పర్యవేక్షణ చేస్తూ సాఫీగా కొనుగోలు ప్రక్రియ ముగిసే వరకు అకాల వర్షాలకు అప్రమత్తంగా ఉంటు రైతులకు అండగా ఉండాలని కలెక్టర్ జిల్లా యంత్రాంగానికి సూచించారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**- ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి - ఉద్యానవన శాఖ పరకాల డివిజన్ అధికారిని మధులిక**



**దామెర, మే 18 (ప్రజాజ్యోతి):** ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానవన శాఖ పరకాల డివిజన్ అధికారిని మధులిక తెలిపారు. ఆదివారం దామెర మండలం ఊరుగొండ శివారులో వెంకట్ రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ పంటను కొందరు రైతులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ సాగులో మెళకువలు పాటిస్తూ, అంతర పంటలు వేస్తూ, డ్రిప్ సరిగా వాడటం ద్వారా ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. అదే విధంగా పురుగుల నియంత్రణ, ఎలుకల నియంత్రణ జనము వేయటం వలన కలిగే లాభాల గురించి వివరించారు. బోరాన్ మెగ్నీషియం లాంటివి పోషకాలు వేయటం వలన గెలలు పెరుగుదలకు దోహదపడే అంశాలుగా తెలిపారు. చెట్టు పెరుగుదలకు దోహద పడే అంశాలపై చర్చించారు. రైతులకు గెలలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్, మధులిక, ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, జైన కంపెనీ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ రెండో జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అదరి శ్రీనివాస్**



**భీమదేవరపల్లి మే 18 ప్రజాజ్యోతి**

సిపిఐ రెండో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ముల్కనూరులో భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా రెండో మహాసభల గోడ పత్రికను సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈనెల 26 27 తేదీలలో హసన్పర్తి మండల కేంద్రంలో సిపిఐ మహాసభలను నిర్వహించడం జరుగుతుందని, భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో కమ్యూనిస్టు పార్టీని గ్రామ గ్రామాన విస్తరించి భవిష్యత్తు రాజకీయాలకు ఈ జిల్లా మహాసభలు వేదిక అవుతాయని అన్నారు. ఈ మహాసభలలో హనుమకొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎలాంటి ఉద్యమాలు చేయాలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వము దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మాధురి రమేష్, జిల్లా సమితి సభ్యులు మంచాల రమాదేవి ,నాయకులు సుంచు కుమార స్వామి, మార్పు సంజీవరెడ్డి, టేకుమట్ల కుమారస్వామి, బోడ బాలరాజు, కవ్వంపల్లి కిషన్, తుమ్మల మమత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి సలహాదారు

**హసన్ పర్తి, మే-18(ప్రజాజ్యోతి):**



భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్క విజయ్ కుమార్ కుమార్తె వివాహ వేడుక హసన్ పర్తి మండలం భీమారం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కేవిఎన్ కన్వెన్షన్ హాల్ లో జరిగింది. ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో పాటు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ - రాజేశ్వర్ రావు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఈటల రాజేందర్‌ను కలిసిన గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులు



**దామెర, మే 18 (ప్రజాజ్యోతి):** గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులు ఈటల రాజేందర్ ను కలిసి తమకు న్యాయం చేయాలని కోరారు. హైవే లో భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం చాలా తక్కువ పరిహారం ఇస్తున్నదని, మార్కెట్టు ధర ప్రకారం చెల్లించి భూములు తీసుకోవాలని విన్నవించారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసారు. నాగ్ పూర్ - అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంకోసం భూసేకరణ కోసం ఇస్తున్న నష్టపరిహారం చాలా తక్కువ ఉందని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కనీసం వాస్తవ విలువలో ఇరవైశాతం కూడా పరిహారం అందడంలేదని.. వాస్తవ ధరల ప్రకారం పరిహారం ఇస్తే భూములు ఇవ్వడానికి సిద్ధమని రైతులు ఈటలకు వివరించారు. గతంలో ఇదే అంశంపై ఈటల రాజేందర్ గారు పార్లమెంట్ లో ప్రస్తావించిన విషయం గుర్తుచేశారు. మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈటల రాజేందర్ గారు హామీ ఇచ్చారు. ఈటలను కలిసిన వారిలో బూర్గుల రామచందర్ రావు, బొల్లు సమ్మిరెడ్డి, బొల్లు రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.



# ఎస్‌కేడిఆర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**భీమదేవరపల్లి మే 18 ప్రజా జ్యోతి**
ఎస్‌కేడిఆర్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముల్కనూర్ శ్రీకృష్ణదేవరాయ హై స్కూల్ చెందిన 1997.... 1998 సంవత్సరము లో పదవ తరగతి చదివిన విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా 27 సంవత్సరాల క్రిందట తాము చదువుకున్న పాఠశాల రోజులు గుర్తు చేసుకున్నారు ఒకరికొకరు కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. రాబోయే రోజుల్లో ఆరోగ్యం గురించి మెలకువలు పాటించాలని గుర్తు చేసుకున్నారు. కలిసి సహపంక్తి భోజనం చేశారు. మృతి చెందిన చదువు చెప్పిన గురువులు తోటి మిత్రులకు నివాళులర్పించి ఆపరేషన్ భారత్ సింధూర్ యుద్ధం లో జవాన్లకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గూడ విశ్వవసు కోటేశ్వరరావు, గూడ వీరభద్రం, రేణుక రెడ్డి, అజ్గర్ అలీ, నీలం సంపత్, కాలేరు రాజన్న, రాజయ్య గౌడ్, బగ్గని మాధవి మధు, అరకాల విక్రమ్ కుమార్ లతో పాటు 50 మంది పాల్గొన్నారు.

# కాట్రపెల్లిలో ఘనంగా
# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాయపర్తి ,మే 18 ,ప్రజాజ్యోతి**
మండలంలోని కాట్ర పెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం2000బి2001 సం!! పూర్వ విద్యార్థుల రజతోత్సవ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా, ఉల్లాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరు ఒకచోట చేరి, తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ సమ్మేళన%శీ% విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ బంధాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఉపాధ్యాయులు సద్గుణ చారి మరియు నరేంద్ర లు విచ్చేసి, పూర్వ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. వారు విద్యార్థి దశలో నేర్చుకున్న విలువలు మరియు జ్ఞానం జీవితంలో ఉన్నత స్థానాలకు చేర్చుతాయని, గురు-శిష్య సంబంధం ఎల్లప్పుడూ పవిత్రమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమ విజయంలో కీలక పాత్ర పోషించిన వారిలో పురుషుల విభాగంలోగుండ్లపల్లి శ్రావణ్ కుమార్ మరియు స్త్రీల విభాగంలోమొహమ్మద్ ఖతీజ ప్రత్యేక ప్రస్తావన అర్హులు. వారి అవిశ్రాంత కృషి, నిర్వహణ నైపుణ్యం, మరియు సమన్వయం ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని అత్యంత విజయవంతం చేశాయి. వారు పూర్వ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను ఒకే వేదికపై ఏకం చేసి, ఈ కార్యక్రమాన్ని మరపురాని అనుభవంగా మలిచారు.కార్యక్రమంలో భాగంగా, పూర్వ విద్యార్థులు తమ గురువులను శాలువాలు మరియు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మరియు సహపంక్తి భోజనాలతో ఈ సమ్మేళనం ఆనందోత్సాహాలతో నిండిపోయింది. పూర్వ విద్యార్థులు తమ విద్య, వృత్తి, మరియు వ్యక్తిగత జీవిత విశేషాలను పంచుకున్నారు, మరియు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సంకల్పించారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు రాపాక రాజు ,వెంకన్న, గుండ్ల పెల్లి సంతోష్, ఎండి కతీజ, కత్తి రమేష్, సురేందర్, కూస కవిత, కందుకూరు రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా
# సమర్ధవంతంగా పనిచేయండి : జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 18 (ప్రజా జ్యోతి)**
సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసు అధికారులు, సిబ్బంది సమర్ధవంతంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఆదివారం ఎస్పీ కిరణ్ ఖరే కాళేశ్వరానికి వచ్చే వివిధ రూట్లను, ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అయ్యే అవకాశం ఉన్న వివిధ మార్గాలను స్వయంగా పరిశీలించి, డ్రోన్ ద్వారా ట్రాఫిక్ రద్దీని చూస్తూ, పోలీసు అధికారులు, సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా ఫుట్ పెట్రోలింగ్, బైక్ పెట్రోలింగ్, పెట్రో కార్ ద్వారా అధికారులు, సిబ్బంది పనిచేయాలని, ముఖ్యంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోరకు వాహనాలు రోడ్డుకు ఇరువువైపుల నిలపకుండా జాగ్రత్త పడాలనీ, పార్కింగ్ స్థలాల్లో పార్కింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలనీ అన్నారు.

## పాముకాటుకు వృద్ధురాలు మృతి

**భీమదేవరపల్లి మే 18 ప్రజాజ్యోతి**



పాముకాటుకు వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన భూపతి కమలమ్మ వయసు 72 అనే వృద్ధురాలు శనివారం సాయంత్రం 6 గంటలకు తన ఇంట్లో ఉన్న బీరువా లోని బట్టలు తీస్తుండగా బీరువా కింద ఉన్న నాగుపాము మృతురాలి ఎడమ కాలు పై మూడుసార్లు కాటు వేయగా మృతురాలు ఒకసారిగా కేక వేయగా పక్క గదిలో ఉన్న కొడుకు వెళ్లి చూడగానే పాము కాటేసి ఉంటుంది అని వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. భూపతి కమలమ్మ చికిత్స పొందుతూ రాత్రి 8:30 గంటల సమయంలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుమారుడు భూపతి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు.

## కొత్తకొండ వీరన్న సన్నిధిలో
## మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**భీమదేవరపల్లి మే 18 ప్రజాజ్యోతి**
కొత్తకొండ వీరభద్రుని సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం మండలంలోని కొత్తకొండ శివారులో నీ ముస్తాపూర్ లో గల బిఆర్కె ఫంక్షన్ హాల్ లో వివాహ మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కొత్తకొండ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. కొత్తకొండ దేవాలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేకు దేవాలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్, మాజీ ఎంపీపీ సంఘ సంపత్ యాదవ్, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు రజన చారి, మాజీ ఎంపిటిసి తాళ్ల జయంత్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమాలలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు

**హసన్ పర్తి, మే-18(ప్రజాజ్యోతి):**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55 డివిజన్ భీమారాం ఆనందనగర్ కాలనీ కి చెందిన రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ చంద్రపలకల ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం తో పాటు 3వ డివిజన్ పరిధిలోని అరెపల్లె గ్రామానికి చెందిన కంటివేడి రవి ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు బుద్దే పెద్దన్న, గడ్డం శివరాం ప్రసాద్, కొంక హరిబాబు, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, జన్ను అరుణాకర్, రామంచ ఐలయ్య మరియు రిటైర్డ్ పోలీస్ అధికారులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# కుల మతాలకు అతీతంగా తీరంగా యాత్ర

## తీరంగా యాత్రను విజయవంతం చేయాలి : రావు పద్మ రెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 28, ప్రజాజ్యోతి**
ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకొని, భారత సాయుధ దళాల పట్ల పౌరుల కృతజ్ఞతా భావాన్ని వ్యక్తపరచే రాజకీయేతర ఉద్యమంగా దేశవ్యాప్తంగా చేపడుతున్న తిరంగ యాత్రను హనుమకొండ నగరంలో విజయవంతం చేయాలని బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి లు పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా పరిధిలోని డివిజన్ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మరియు ముఖ్య నాయకులతో తీరంగా యాత్ర విజయవంతం కొరకు బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించి యాత్రకు సంబంధించి కీలక మార్గదర్శకాలను వెల్లడించారు. ఈ యాత్ర పూర్తిగా రాజకీయేతరమైనదని స్పష్టం చేశారు. ఎలాంటి పార్టీ చిహ్నాలు, నాయకుల ఫొటోలు, బ్యానర్లు, బ్రాండింగ్ లేకుండా కేవలం జాతీయ పతాకంతోనే యాత్ర నిర్వహించాలన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల పట్ల గౌరవాన్ని వ్యక్తపరిచే విధంగా ఈ కార్యక్రమం కొనసాగాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు డా.పగడాల కాళి ప్రసాద్ ,డా పెసరు విజయచందర్ రెడ్డి, దొంతి దేవేందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, ఆర్. పి.జయంత్ లాల్, కార్పొరేటర్ బైరి లక్ష్మీ, అరణ్యారెడ్డి, జిల్లా నాయకులు, డివిజన్ మండల అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 28 (ప్రజాజ్యోతి)**
హనుమకొండ జిల్లా పశ్చిమ నియోజకవర్గం హనుమాన్ నగర్ పోచమ్మ కుంటకు చెందిన 54 డివిజన్ కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్ వారి కుమార్తె కీర్తన వర్షిత్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. వారితో పాటు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు జెండా రాజేష్, కౌడగాని నరసింగరావు, మోతే చిరంజీవి, జూపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# డీకే మార్ట్ వార్షికోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్

**జమ్మికుంట, మే 18 (ప్రజాజ్యోతి) :**
జమ్మికుంట పట్టణంలో గత సంవత్సరం ప్రారంభించిన డీకే మార్ట్ ప్రజల ప్రశంసలు పొందడం అభినందనీయమని హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ అన్నారు. డీకే మార్ట్ ప్రారంభించి మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను యజమాన్యం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రణవ్ హాజరయ్యారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్ మాట్లాడుతూ, డీకే మార్కెట్ యాజమాన్యం కష్టపడి గత ఏడాది ప్రారంభించిన ఈ షాపు దినదిన అభివృద్ధి చెందుతూ ప్రజలకు నాణ్యమైన సరుకులను షాపు యజమాన్యం అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన సరుకులతో సరసమైన ధరలకు అందిస్తూ ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం డీకే మార్కెట్ యాజమాన్యం ప్రణవ్ బాబు ను శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డీకే మార్ట్ యాజమాన్యం బూర కరుణాకర్ ధనలక్ష్మి తోపాటు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సారంగపాణి పొనగంటి మల్లయ్య యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు నాయకులు పొన్నగంటి మల్లయ్య పాతకాల అని ల్ పాతకాల ప్రవీణ్ పాతకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టుకు కుంటపల్లి స్వాముల పాదయాత్ర



**సంగెం,మే18(ప్రజాజ్యోతి):**
మండలంలోని కుంటపల్లి గ్రామంలో 11మంది హనుమాన్ మాలధారణ భక్తులు ఆదివారం సాయంత్రం కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు.మూడు రోజుల పాటు పాదయాత్రగా వెళ్లి హనుమాన్ జయంతి నాటికి కొండగట్టుకు చేరుకోనున్నట్లు తెలిపారు.పాదయాత్రగా బయలుదేరిన హనుమాన్ భక్తులకు మంగళహారతులు,ప్రత్యేక పూజలతో కుటుంబ సభ్యులు వీడ్కోలు పలికారు.పాదయాత్రలో స్వాములు గుండాల రాజేందర్,బోయిన రాకేష్,పాశం రాజు,పాశం సూరయ్య,కడమంచి రవి,కొప్పుల రాజేష్,గోపతి విష్ణు,ఏనపోతుల రాజు,గోపతి యుగంధర్, కాట్రపల్లి సాంబయ్య,జక్క బన్నీ,తదితరులు ఉన్నారు

# శుభాకాంక్షలు తెలిపిన చల్లా



**పరకాల, మే 18,ప్రజాజ్యోతి**
పరకాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గందే వెంకటేశ్వర్లు పరకాల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా వారికి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో
# చల్లా ధర్మారెడ్డి..



**పరకాల, మే 18,ప్రజాజ్యోతి**
పరకాల పట్టణంలోని ఎమ్.ఎన్.రావు గార్డెన్స్ లో జరుగుతున్న పరకాల మండలం హైబోతుపల్లి వాస్తవ్యులు సూర్నేని సుజాత - సంతోష్ రావు దంపతుల కుమార్తె అంజలి - వంశీకృష్ణ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.